# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



సంపుటి : 01 | సంచిక : 89 | వరంగల్ | మంగళవారం, 16 డిసెంబర్ 2025 | పేజీలు : 03


# పాలకుర్తి జనసంద్రం

- కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
- కమ్మగాని పుష్పలీల నాగయ్య గౌడ్ గెలుపు కోసం విస్తృత ప్రచారం
- కత్తెర గుర్తుకే ఓటు వేయాలి
- గ్రామ అభివృద్ధికి తోడ్పడాలి
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి



2





# గెలిపిస్తే 24 గంటలు మీ కోసం పని చేస్తా

- వెరైటీ ప్రచారంతో మానస రెడ్డి
- విద్యార్థి దశ నుంచే భర్త నిరంజన్ పార్టీకి సేవలు

పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి : తనను గెలిపిస్తే 24 గంటల పాటు ప్రజల కోసం పనిచేస్తానని కడదుల మానస నిరంజన్ రెడ్డి తెలిపారు. భాజాపా పాలకుర్తి సర్పంచ్ బరిలో ఉన్న ఆమె.. కొత్త కొత్త హామీలు, వెరైటీ ప్రచారంతో భర్తతో కలిసి ముందుకు సాగుతున్నారు. ఈసారి పాలకుర్తి ప్రజలు తమను ఆదరిస్తారబే బలమైన నమ్మకంతో ఇంటింటా తిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు.

## నిరంజన్ రెడ్డి పార్టీకి చేసిన సేవలు అపారం

తెలంగాణ ఉద్యమంలో ఓయూ ఆర్ట్స్ కాలేజ్ వేదికగా ఉద్యమంలో పాల్గొన్నారు. 2009 నుండి బిజెపిలో, గత 15 సంవత్సరాలుగా స్థానికంగా వ్యాపారం చేసుకుంటూ ప్రజలకు తనదైన రీతిలో సేవలందిస్తున్నారు. గతంలో జడ్పిటిసిగా నామినేషన్ వేశారు. బిజెపిలో మండల ప్రధాన కార్యదర్శిగా ఐదు సంవత్సరాలు, జిల్లా అధికార ప్రతినిధిగా రెండు సంవత్సరాల నుంచి విధులు నిర్వహించారు. అయోధ్యలో గుడి నిర్మాణానికి పాలకుర్తి మండలంలో ప్రతి ఇంటికి తిరిగి నిధి సమర్పణకు చొరవ చూపారు. పాలకుర్తిలో ఇంటర్, డిగ్రీ కళాశాల మంజురుకు నిరాహారదీక్ష చేశారు. పాలకుర్తిలో బస్టాండ్ పునప్రారంభించాలని సౌకర్యాలు కల్పించాలని అనేక ఏళ్లుగా పోరాటం చేయగా ఫలించింది. ఎవరిని ఏ రోజు ఒక రూపాయి మోసం చేసింది తెలియదు, నిజాయితీగా ఉండటం నా నైజం అలాగే అమ్మ చారిటబుల్ ట్రస్ట్ తో పేదలకు ఎంతో మందికి సహాయం చేస్తున్నారు. గతంలో పార్లమెంట్ ఎన్నికల్లో పాలకుర్తిలో బిజెపి 1250 ఓట్లతో రెండో స్థానంలో రావడానికి చొరవ చూపారు.



3

# బోనం ఎత్తిన ఎర్రబెల్లి

# 23 ఏళ్లకే సర్పంచ్ అయిన అంజలి



3






# జనసంద్రంగా మారిన పాలకుర్తి

- కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
- కమ్మగాని పుష్పలీల నాగయ్య గౌడ్ గెలుపు కోసం విస్తృత ప్రచారం
- కత్తెర గుర్తుకే ఓటు వేయాలి
- గ్రామ అభివృద్ధికి తోడ్పడాలి
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝూన్సీ రెడ్డి



**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :** పాలకుర్తి లో మూడో విడత ఎన్నికల చివరి రోజు సందర్భంగా పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కమ్మగాని పుష్ప లిలా నాగన్న కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పట్టణ పురవీధుల్లో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహిస్తూ ప్రజల్లో ఉత్సాహం నింపారు.ఈ ప్రచార కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొని ఇంటింటి ప్రచారం, ర్యాలీ ద్వారా ప్రజలను కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ గ్రామాల అభివృద్ధి, పేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. పాలకుర్తి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, ఇందుకు కమ్మగాని పుష్పలిలా నాగయ్య గౌడ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ స్థాయి నుంచి ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించే శక్తి కాంగ్రెస్ పార్టీకే ఉందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలంటే నిజాయితీగల అభ్యర్థిని ఎన్నుకోవాలని, కత్తెర గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.











# తిరుమలగిరిలో దయన్న ప్రచారం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మండలంలోని తిరుమలగిరి గ్రామంలో సోమవారం సర్పంచ్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అభ్యర్థికి మద్దతుగా ఆయన గ్రామంలో తిరుగుతూ ఓట్లేసి గెలిపించాలని కోరారు. పార్టీ అభ్యర్థి నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి అని ఆయా కుటుంబానికి మద్దతుగా నిలవాలన్నారు. బ్యాట్ గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు. జిల్లా బీఆర్ఎస్ నేత కూటి కంటి నరేష్ గౌడ్, అంజయ్య ముఖ్య నేతలు, పార్టీ శ్రేణులతో కలిసి దయాకర్ రావు ప్రదర్శన పాల్గొన్నారు.

# అమెరికా నుంచి వచ్చి ఓటు వేసిన మామ

## ఒక్క ఓటుతో గెలిచిన కోడలు



**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం బాగాపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఉత్కంఠభరిత ఫలితం వెలువడింది. కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేసిన ముత్యాల శ్రీవేద కేవలం ఒక్క ఓటు తేడాతో విజయం సాధించి సర్పంచ్‌గా ఎన్నికయ్యారు.ఈ ఎన్నికల్లో శ్రీవేద పోటీ చేస్తున్న విషయం తెలిసిన వెంటనే ఆమె మామ ముత్యాల ఇంద్రకరణ్ రెడ్డి అమెరికా నుంచి నాలుగు రోజుల ముందే స్వగ్రామానికి వచ్చి తన ఓటు హక్కును వినియోగించారు. ఆ ఒక్క ఓటే చివరికి ఫలితాన్ని మార్చిందని గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.

# ప్రశ్నించే గొంతుక రజిత

- ఎర్రజెండాను ఆదరించి గెలిపించండి
- రజితకు మద్దతుగా సిపిఐ (ఎంఎల్) ప్రచారం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ బలపరిచిన అభ్యర్థి అనంతోజు రజితను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా కోరారు. సోమవారం పాలకుర్తి మండల కేంద్రంలో ప్రధాన వీధుల గుండా ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిస్టులు గెలిస్తే పాలకుర్తి సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. అవకాశవాదులను ఓడించాలని నీతి నిజాయితీకి పట్టం కట్టాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రజా సమస్యలనే తమ ఎజెండాగా మేనిఫెస్టో ప్రకటించామని, తాము గెలిస్తే దానిని అమలు చేస్తామని రమేష్ రాజా ప్రకటించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజు సాంబయ్య, సర్పంచ్ అభ్యర్థి అనంతోజు రజిత, మహంకాళి శ్రీనివాస్, కొనకటి కళింగరాజు, గాయాల బాబు, పెద్ది రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



# ఎర్రబెల్లి ప్రచార హోరు



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** గ్రామ పంచాయతీలో మూడో విడత సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పాలకుర్తి, కొడకండ్ల మండలాల్లో బి ఆర్ ఎస్ బలపరచిన సర్పంచుల అభ్యర్థుల గెలుపు కోసం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మా రెడ్డీతో ఎన్నికల ప్రచారం విస్తృతంగా చేపట్టారు. పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు, మహిళా సంఘాల కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటి ప్రచారంలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి కి ఓట్లేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,ఉప్పల్ ఎమ్మెల్యే గ్రామస్తులను కోరారు.

## దయాకర్ రావుకు జేజేలు..

వల్మిడిలో ప్రచార హోరు దద్దరిల్లింది. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. బిఆర్ఎస్ అభ్యర్థి సంధ్య గెలుపుకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు. విద్యావంతురాలైన ఆడబిడ్డను గెలిపిస్తే పల్లె అభివృద్ధికి బాటలు పడతాయన్నారు. మహిళలు, పార్టీ శ్రేణులు ప్రచారంలో పాల్గొన్నారు.







# 23 ఏళ్లకే సర్పంచ్ అయిన అంజలి



**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :** భూపాలపల్లి జిల్లాలోని టేకుమట్ల మండలం దుబ్యాల గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ యువ అభ్యర్థి సంగి అంజలి (23) విజయం సాధించారు. ఆమె తన ప్రత్యర్థిపై 41 ఓట్ల తేడాతో గెలుపొందారు. అంజలి విజయం గ్రామ యువతలో నూతన ఉత్సాహాన్ని నింపింది. తక్కువ వయస్సులోనే ప్రజల విశ్వాసాన్ని ఆమె సంపాదించారు.

# బోనం ఎత్తిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం,బొమ్మెర గ్రామ పంచాయతీలో మూడో విడత సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకి ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మా రెడ్డీకి పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు,మహిళా సంఘాల కోలాటాలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా బినమెత్తి సందడి చేసి ఇంటింటి ప్రచారంలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థికి ఓట్లేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాజీ మంత్రి కోరారు.

# సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమిపాలైన ఎస్సై



**పాలకుర్తి వాణి, సూర్యాపేట :** ఎస్ఐ ఉద్యోగానికి వెంకటేశ్వర్లు రాజీనామా చేసి కాంగ్రెస్ నుండి పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు.కోదాడ మండలం ,గుడిబండ గ్రామంలో పంచాయతీ ఎన్నికల కోసం ఎస్ఐ ఉద్యోగానికి వెంకటేశ్వర్లు రాజీనామా చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఉత్తమ్ పద్మావతి మద్దతు తెలిపినా కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిగా వెంకటేశ్వర్లు పోటీ చేసి ఓటమి చవి చూశారు.

# కొడకండ్లలో కాంగ్రెస్ నేతల సందడి

**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** మూడో విడత గ్రామ సర్పంచ్ ఎన్నికల చివరి రోజు సందర్భంగా కొడకండ్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం ఉత్కంఠభరితంగా కొనసాగింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయాన్ని లక్ష్యంగా చేసుకుని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీల్లో పర్యటించిన నాయకులు ప్రజలతో ప్రత్యక్షంగా సంభాషిస్తూ వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. గ్రామాభివృద్ధికి అవసరమైన తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, సంక్షేమ పథకాలు వంటి అంశాలపై కాంగ్రెస్ పార్టీ దృక్పథాన్ని వివరించారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాలను అభివృద్ధి చేయగలమని వారు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కొడకండ్ల గ్రామం సమగ్ర అభివృద్ధి దిశగా సాగాలంటే ప్రజల కోసం అంకితభావంతో పనిచేసే నాయకత్వం అవసరమని, అందుకే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని గ్రామస్తులను కోరారు.





# దేవరుప్పులలో విస్తృత ప్రచారం


**పాలకుర్తి వాణి, దేవరుప్పుల :** దేవరుప్పుల గ్రామంలో ఎన్నికల ప్రచారం కాంగ్రెస్ పార్టీ హోరెత్తింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయాన్ని లక్ష్యంగా చేసుకుని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ నాయకులు ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై కాంగ్రెస్ పార్టీ తీసుకోనున్న చర్యలను వివరించారు. గ్రామ అభివృద్ధి ప్రజల సహకారంతోనే సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేవరుప్పుల గ్రామం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే ప్రజల పక్షాన నిలబడే నాయకత్వం అవసరమని, అందుకే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని గ్రామస్తులను కోరారు.

## ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల

# ఫ్యాకల్టీ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

**పాలకుర్తి వాణి, హన్మకొండ :** హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైనన్స్ కళాశాలలో ఫ్యాకల్టీ క్లబ్ నూతన కమిటీ ఎన్నికలు సోమవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో చైర్మన్‌గా డాక్టర్ కర్ణాకర్ రావు ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్‌లుగా డాక్టర్ బిక్షపతి, డాక్టర్ ఫిరోజ్ బాషా, డాక్టర్ ఎల్. జితేందర్, డాక్టర్ సుచరిత పాల్, డాక్టర్ విజయ్ కుమార్ ఎంపికయ్యారు.కన్వీనర్‌లుగా డాక్టర్ మాదాసి కనకయ్య, డాక్టర్ చందూలాల్, డాక్టర్ సత్యజూలా, డాక్టర్ శ్రీలత, డాక్టర్ ఏ. సతీష్, డాక్టర్ టి. నాగయ్య ఎన్నికయ్యారు. కోకన్వీనర్‌లుగా డాక్టర్ సునీత, డాక్టర్ మౌనిక, డాక్టర్ మయూరి, డాక్టర్ ఏ. రాజ్ కుమార్ ఎంపికయ్యారు. ట్రెజరర్‌లుగా డాక్టర్ సతీష్, డాక్టర్ సురేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈసీ సభ్యులుగా డాక్టర్ బి. రాజశేఖర్, డాక్టర్ పుల్లా రమేష్, డాక్టర్ సుధీర్ కుమార్, డాక్టర్ అంజన్ రావు, డాక్టర్ ఆదిరెడ్డి, డాక్టర్ టి. శేషు, డాక్టర్ మాధ శ్రీనివాస్, డాక్టర్ సంజీవ్, డాక్టర్ కే. రాజేందర్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ బండి శ్రీనివాస్, డాక్టర్ రాజా కళ్యాణి, డాక్టర్ కోమటి లక్ష్మీనారాయణ, డాక్టర్ ఓ. మాధవి, డాక్టర్ బిక్కి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. మీడియా ఇన్‌చార్జిగా వేదాంతం హరికుమార్‌ను నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఫ్యాకల్టీ క్లబ్ చైర్మన్ డాక్టర్ కర్ణాకర్ రావు మాట్లాడుతూ కళాశాలలోని అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి తన వంతు పూర్తి కృషి చేస్తానన తెలిపారు.






# ఓటేయడం మీ బాధ్యత..
# పనిచేయడం నా వంతు

- నన్ను నమ్మండి.. ఆదరించండి
- గెలిపిస్తే ప్రజాక్షేత్రంలో సేవకుడై ఉంటా
- ముత్తారం స్వతంత్ర అభ్యర్థి దుబ్బాక సావిత్రమ్మ



**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి:** మండలంలోని ముత్తారం గ్రామ సర్పంచి అభ్యర్థి దుబ్బాక సావిత్రమ్మ ప్రజా మేనిఫెస్టోతో ముందుకు వచ్చారు. ఆశీర్వదించి ఓట్లేస్తే ఐదేళ్లపాటు సేవకురాలిగా పనిచేస్తానని, నమ్మి ఓటేయాలని కోరారు. గ్రామస్తులు మేనిఫెస్టోను ఒక్క నిమిషం చదవాలని విడుదల చేశారు. రానున్న రోజుల్లో గ్రామ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. శాశ్వతంగా గ్రామంలోని ఇక్కడే ఉండి ప్రజాసేవ చేయడానికి తన జీవితం అంకితం చేస్తామన్నారు. రాజకీయంగా ప్రజాసేవ చేయడానికి ఓ ప్లాట్ ఫామ్ తో సరైన ప్రణాళికతో గ్రామ ప్రజల ముందుకు వచ్చామన్నారు. సర్పంచిగా గెలిపించి ఆచరించాలని సావిత్రమ్మ కోరారు.






Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341